తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 40, పేజీలు : 8+4 వెల : 8.00

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

సిబిఐ విచారణకు గైర్హాజరైన తేజస్వియాదవ్
నాగా మున్సిపల్ ఎన్నికల్లో మహిళలకు 33% రిజర్వేషన్
5లో

## హైదరాబాద్‌లో అమిత్‌షా
### నేడు సిఐఎస్‌ఎఫ్ పెరేడ్‌కు హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా శనివారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్‌చుగ్,



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, మాజీ మంత్రి డికె అరుణ, మాజీఎంపీ విజయశాంతి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితర నేతలు స్వాగతం పలికారు. అమిత్‌షాను జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ≫2



శనివారం న్యూఢిల్లీలో ఎమ్మెల్సీ కవిత

# ఇప్పటికింతే.. మళ్లీ రండి!

## రెండో దఫా విచారణ 16న

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఈ నెల 16వ తేదీన మరోసారి ఈ డీ అధికారులు విచారించనున్నారు. శనివారం నాడు కవితను ఈడీ అధికారులు ఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో తొమ్మిది గంటల పాటు విచారించడం తెలిసిందే. ఈ విచారణ అనంతరం రాత్రి ఎనిమిది గంటల 10 నిమిషాల సమయంలో కవిత ఈడీ కార్యాలయం నుంచి బయటకు వచ్చి మీడియాతో మాట్లాడకుండానే నేరుగా ఢిల్లీ లోని కెసిఆర్ ఇంటికి వెళ్లిపోయారు. కాగా కవితను మరోసారి విచారించాలని నిర్ణయించిన ఈడీ అధికారులు ఇందుకుగానూ ఈ నెల 16వ తేదీని నిర్ణయించారు. ఈ మేరకు కవితకు శనివారం రాత్రి ఈడీ అధికారులు సమాచారం అందించారు.

### లిక్కర్ కుంభకోణం కేసులో కవిత సుదీర్ఘ విచారణ
### పిళ్లైతో కలిపి దాదాపు 9 గంటలు ప్రశ్నించిన ఇడి
### పిఎంఎల్‌ఎ సెక్షన్ 50 కింద ప్రశ్నల వర్షం
### విచారణ బృందంలో ఐదుగురు ఉన్నతాధికారులు
### విడియో రికార్డింగ్ చేసిన ఇడి

**హైదరాబాద్, మార్చి 11. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో బిఆర్ఎస్‌సి ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవితను ఢిల్లీలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ శనివారం నాడు తొమ్మిదిగంటలపాటు సుదీర్ఘంగా విచారించింది. ఉదయం 11 గంటలకు మొదలైన కవి త విచారణ రాత్రి ఎనిమిది గంటల వరకు కొనసాగింది. సాయంత్రం నాలుగుగంటల నుంచి ఐదుగంటల మధ్య గంటపాటు భోజన విరామం ఇచ్చిన ఈడీ అధికారులు మధ్యలో ఒకసారి టీబ్రేక్ ఇచ్చారు. ఈడీ ≫7



ఇడి కార్యాలయం వద్ద కారులో ఎమ్మెల్సీ కవిత

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారానికి తెర
### రేపు పోలింగ్.. 16న కౌంటింగ్
### పోటీలో 21 మంది అభ్యర్థులు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన ప్రచారం ముగిసింది. రేపు(సోమవారం) పోలింగ్ జరగనుంది. ఈ నెల 16న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం 137 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. గత నెల 16 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన సంగతి తెలిసింది. నామినేషన్ల కంటే ముందునుంచే ఎమ్మెల్సీగా పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు ఈ ఏడాది జనవరి నుంచే ప్రచారం ప్రారంభించారు. రేపు(సోమవారం) పోలింగ్ జరగనుంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇందుకు సంబంధించిన ప్రచారం శనివారం సాయంత్రం 4 గంటలతో ముగిసింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన లెక్కింపు ప్రక్రియ ఈ నెల 16న ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానుంది.

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో మొత్తం 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి పదవీ కాలం ఈ నెల 29తో ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మొదట 2008లో జరిగాయి. అప్పుడు పీఆర్‌టీయూ నుంచి పాతూరి సుధాకర్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. శాసనమండలి కొత్తగా ఏర్పాటైన నేపథ్యంలో వారి పదవీకాలం కోసం లాటరీ ద్వారా ఎంపిక చేశారు. అందులో పాతూరి సుధాకర్‌రెడ్డికి 4 సంవత్సరాలు వచ్చింది. దీంతో 2008 నుంచి 12 వరకు ఆయన ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొనసాగారు. అనంతరం 2012లో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ తరపున కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి గెలుపొందారు. ఆ తరువాత 2019లో కూడా కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి అధికార టీఆర్ఎస్(ప్రస్తుత బీఆర్ఎస్) పార్టీ మద్ధతు ఇచ్చి పార్టీ బీ ఫామ్ కూడా ఇచ్చింది.. పీఆర్‌టీయూ టీఎస్ తరపున మరోసారి ఎమ్మెల్సీగా కాటేపల్లి గెలుపొందారు. ఇప్పుడు ఆయన పదవి కాలం మార్చి 29తో ముగియనున్న నేపథ్యంలో సోమవారం ఎన్నికలు జరగనున్నాయి.



శనివారం రాజ్‌భవన్ వద్ద ధర్నా చేస్తున్న మేయర్ విజయలక్ష్మి తదితరులు




బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు

# బండిపై భగ్గుమన్న బిఆర్ఎస్
### కవితపై చేసిన వ్యాఖ్యల పట్ల ఆగ్రహ జ్వాలలు
### విచారణకు ఆదేశించిన రాష్ట్ర మహిళా కమిషన్
### సంజయ్‌పై పలు పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు
### రాజ్‌భవన్ వద్ద మహిళా నేతల ధర్నా, ఉద్రిక్తత
### నోటీసు వస్తే కమిషన్ ముందు హాజరవుతానన్న సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి11:** ముఖ్యమంత్రి కుమార్తె, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో దుమారం రేపుతున్నాయి. సంజయ్ వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారంనాడు బిఆర్ఎస్ పార్టీ నేతలు. కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున ఆందోళనలకు దిగారు. బండికివ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంజయ్ వెంటనే కవితకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. సంజయ్ వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి.. విచారణకు డిజిపిని ఆదేశించారు. మహిళల గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయని సునీతా లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్‌కు నోటీసులు జారీ చేసి... వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. మరో వైపు కవితపై బండి సంజయ్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. కవితపై బండి సంజయ్, ఇతర నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని... తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. బండిసంజయ్‌పై బిఆర్ఎస్‌నేతలు, కార్యకర్తలు వివిధ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేశారు. కవిత పట్ల సంజయ్ చేసిన వ్యాఖ్యలపై నగరంలోని పలు పిఎస్‌లలో కంప్లయింట్ ఇచ్చారు. కేసుల నమోదుపై ≫2

## లాకప్ గదుల్లో సిసి కెమెరాలు
### సుప్రీం కోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ, మార్చి 11:** దేశవ్యాప్తంగా అన్నిజైళ్లలోని ఖైదీల రూమ్‌లలో సిసిటివి కేమేరాలు ఏర్పాటు చేయాలని, ఏడాదిలేదా రెండేళ్లలోపే ఈ సిసి కెమేరాల ఏర్పాటుపూర్తికావాలని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. జైళ్లలో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతున్నదన్న అభియోగాల నేపథ్యంలో జైళ్లలోను, అదేవిధంగా పోలీస్ స్టేషన్లలోని లాకప్ రూమ్‌లలో కూడా ఏర్పాటుచేయాలని సూచించింది. జస్టిస్ టిఎస్ ఠాకూర్, జస్టిస్ ఆర్‌భానుమతిలతో కూడిన బెంచ్ తీర్పుచెపుతూ ప్రతి పోలీస్‌స్టేషన్‌లోను ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, మహిళలు నిందితులు లేదా అనుమానితులుగా తీసుకువచ్చినపుడు వారే ఉండాలని ఆదేశించింది. కస్టడీ హింసను అరికట్టేందుకు వీలుగా ప్రతి రాష్ట్రం, ప్రతి కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రభుత్వాలు అనధికార ప్రముఖులను జైళ్లు, పోలీసు స్టేషన్లు సందర్శించి తనిఖీలు నిర్వహించే ఏర్పాట్లు ≫2



## 16 నుంచి భట్టి పాదయాత్ర
### 91 రోజులు, 1365 కి.మీ.దూరం

**హైదరాబాద్ మార్చి 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని, కానీ బిఆర్ఎస్ దశాబ్ద పరిపాలన తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నిరీర్యం చేసిందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హాత్‌సే హాత్‌జోడో అభియాన్ యాత్రకు కొనసాగింపుగా తానే చేయబోయే పాదయాత్ర గురించి వివరించారు. ఈనెల 16వ తేది నుంచి జూన్ 15వ తేది వరకు 91 రోజుల పాటు పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. 16వ తేది ఆదిలాబాద్ జిల్లా ≫2

## కంప్యూటర్ హ్యాక్
2లో
### టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్ష వాయిదా



# బండి సంజయ్‌పై మహిళా కమిషన్ సీరియస్

## నోటీసులు జారీ చేయనున్న మహిళా కమిషన్



**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 11, ప్రభాతవార్త:** బీజేపీ రా ష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కి తెలంగాణా రాష్ట్ర మహిళా కమీషన్ నోటీసులు జారీ చేయనుంది.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై బండి సంజయ్ చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మహిళా కమిషన్ మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని, సునీతా లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ వ్యాఖ్యలపై సుమోటోగా తీసుకుని డీజీపీని విచారణకు ఆదేశించారు.ఎమ్మెల్సీ కవిత పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర మహిళా కమీషన్ వ్యక్తి గతంగా హాజరు కావాలని ఆదేశించింది.ఈ మేరకు శనివారం తెలంగాణా రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసారు.

# భారత్ ఆస్ట్రేలియాల మధ్య సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం


## ఈ యేడాదిలోపే చర్చలను పూర్తిచేసే లక్ష్యం: కేంద్రమంత్రి పియూష్‌గోయల్

**న్యూఢిల్లీ, మార్చి 11:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య ప్రస్తుతం కొనసాగుతున్న స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందంతో రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లమేరకు పెరుగుతుందని ఇరుదేశాలప్రతినిధులు ఆశాభావం వ్యక్తంచేసారు. ఉభయదేశాల మంత్రిత్వశాఖలపరిధిలో జరిగిన చర్చల్లో కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్‌గోయల్, ఆస్ట్రేలియా వాణిజ్యమంత్రి డాన్ ఫారెల్‌తో చర్చలుజరిపారు. ఫారెల్ భారత్‌లోపర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని అంథోని అల్బనీస్ వెంట వస్తున్న సంగతి తెలిసిందే. గత ఏడాది డిసెంబరు 29వ తేదీ రెండుదేశాలమధ్య ఆర్థిక సహకారం వాణిజ్య ఒప్పందం (ఎక్టా) అమలుకు వచ్చింది. ఇపుడు మరింత సమగ్రమైన ఆర్థిక సహకార ఒప్పందంపై సంప్రదింపులు జరుగుతున్నాయి.

ఎక్టా అనేది ప్రాతమిక ఆర్థిక ఒప్పందమని, ఇపుడు రెండోదశ ఒప్పందంకోసం చర్చలు కొనసాగుతున్నట్లు కేంద్ర మంత్రిగోయల్ అన్నారు. రెండోదశ చర్చల్లో మరికొన్ని విభాగాలు ఈ ఒప్పందం పరిధిలోకి వస్తాయని చెప్పారు.

సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (సెపా) 2023 చివరినాటికి అమలుకురాగలదన్న ధీమా వ్యక్తంచేసారు. వలసల విధానం, మొబిలిటి భాగస్వామ్య ఏర్పాట్ల ఒప్పందం (ఎంఎంపిఎ) రానున్న మూడునెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సమగ్ర సహకార ఒప్పందం తుదిదశకు చేరేందుకువీలుగా ఇరుదేశాల వాణిజ్యమంత్రులు అంకితభావంతో ఉన్నట్లు పియూష్‌గోయల్‌చెప్పారు. రెండుదేశాలప్రధానమంత్రులు ఈ ఒప్పందం బాద్యతలు తమకు అప్పగించారని, ఈ కేలండర్ సంవత్సరంలోనే చర్చలను ముగించాలన్న లక్ష్యంత ఉన్నట్లు తెలిపారు.

30 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యంపై అసంత1ప్తిగా ఉందని, భారత్ ఆస్ట్రేలియా దేశాలు 45నుంచి 50 బిలియన్ డాలర్లు వచ్చే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్య జరగాలన్న లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య క్రమేపీ పెరిగి 100 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం సాగాలన్న లక్ష్యంతో ఉన్నట్లు పియూష్‌గోయల్‌తెలిపారు.



# లంచంగా డబ్బు బదులు ఎద్దు ఇచ్చిన రైతు !

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** అధికారులు లంచం డిమాండ్ చేయడంతో గత్యంతరం లేక ఒక రైతు డబ్బు బదులు ఎద్దును ఇచ్చిన సంఘటన జరిగింది. కర్నాటకలోని హావేలీ జిల్లా సవనూర్ మున్సిపాలిటీకి చెందిన ఎల్లప్ప రానోజి అనే రైతు మున్సిపల్ రికార్డుల్లోన మార్పు కోసం దరఖాస్తు చేసుకున్నారు. పని పూర్తి చేయాలంటే సంబంధిత అధికారి లంచం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. గత్యంతరం లేక ఎల్లప్ప లంచం ఇచ్చారు. లంచం తీసుకున్నా పని జరగక పోవడంతో మళ్లీ రైతు ఎల్లప్ప మున్సిపల్ కర్యాలయానికి వెళ్లారు. అయితే తన దగ్గర లంచం తీసుకున్న అధికారి లేకపోగా అక్కడ వేరొక అధికారి కనిపించారు. అక్కడ విచారిస్తే లంచం తీసుకున్న అధికారి బదిలీపై వెళ్లిపోయినట్లు తెలుసుకున్నారు. ఆయన స్థానంలో వచ్చిన వేరొక అధికారిని కలిసి తన సమస్యను గూర్చి చెప్పుకున్నారు. కొత్తగా వచ్చిన అధికారి కూడా ఎల్లప్పను 25 వేల రూపాయలు లంచం అడగడంతో రైతుకు ఓపిక నశించింది. చిర్రెత్తుకొచ్చిన ఆ రైతు తన పొలం వెళ్లి అక్కడ ఉన్న ఎద్దును తోలుకుని మున్సిపల్ కార్యాలయానికి వెళ్లారు. ఎద్దును అక్కడ ఓ స్తంభానికి కట్టేసి, తన వద్ద డబ్బు లేదని, దానికి బదులు ఎద్దును తీసుకోవాలని తెలిపారు. ఊహించని ఈ పరిణామానికి సదరు అధికారి, ఇతర సిబ్బంది ఖంగుతిన్నారు. అక్కడ ఉన్న వారు దానిపై చర్చించుకోవడంతో విషయం ఉన్నతాధికారి దృష్టికి చేరింది. ఆయన జోక్యం చేసుకుని రైతు ఎల్లప్పకు సంబంధించిన రికార్డుల్లో సరిచేస్తానని మామీ ఇచ్చారు. అంతేకాకుండా లంచం అడిగిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.



# ఆలయాలపై దాడులుచేసే వారిని కఠినంగా శిక్షిస్తాం

## భారత్‌లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్

**న్యూఢిల్లీ, మార్చి 11:** భారత్‌లో హిందూ ధార్మికసంస్థలపై దాడులను ఆస్ట్రేలియా ఎట్టిపరిస్థితుల్లోను సహించబోదని, తీవ్రస్థాయి కఠిన చర్యలు తీసుకుంటామని ఆస్ట్రేలియా3 ప్రధాని అంథోని అల్బనీస్ ప్రధాని మోడీకి హామీ ఇచ్చారు. ఇరుదేశాలప్రధానమంత్రులు సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆస్ట్రేలియాప్రజల నమ్మకాలు, విశ్వాసాలను గౌరవిస్తుందని ఆధ్యాత్మిక సంస్థల భవనాలు, కట్టడాలపై దాడులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవి హిందూ దేవాలయాయలయినా, మసీదులు అయినా, చర్చిలు అయినాసరే నిందితులపై కఠిన మైన చర్యలు ఉంటాయనిస్పష్టంచేసారు. మారక్షణ ఏజెన్సీలు, పోలీసుల ద్వారా కఠిన మైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఆస్ట్రేలియాలో ఉన్న భారత సంతతి జనాభా భద్రత రక్షణకు భరోసా కల్పిస్తామని, వారి రక్షణ మాబాధ్యత అని పేర్కొన్నారు. మార్చి మొదటివారంలోనే ప్రొ ఖలిస్తాన్ మద్దతుదారులు శ్రీలక్ష్మీనారాయణ దేవాలయాన్ని ధ్వంసంచేసారు. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ఈసంఘటన జరిగింది. ఆస్ట్రేలియాలోని కార్రమ్ డౌఇన్స్‌లో ఉన్న శివవిష్ణు దేవాలయాన్ని కూడా హిందూ వ్యతిరేకశక్తులు దాడులుచేసి ధ్వంసంచేసాయని ఆసీస్‌ప్రధాని దృష్టికి తెచ్చారు.

## గుజరాత్ టైటాన్స్‌పై

# ఢిల్లీ కేపిటల్స్ గెలుపు

### పది వికెట్ల తేడాతో గుజరాత్ జట్టు ఓటమి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా మారిజాన్నే క్యాప్

**ముంబయి, మార్చి 11:** వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లో ఢిల్లీ కేపిటల్స్ మూడో విజయం నమోదుచేసింది. ఈసారి ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా పదివికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్‌లో షెఫాలీ వర్మ తన బ్యాటింగ్‌తో రఫ్ఫాడించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 105 పరుగులేచేసింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని ఢిల్లీ ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా 7.1 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ షెఫాలీవర్మ 28 బంతుల్లో పదిఫోర్లు, ఐదు సిక్స్‌లతోకలిపి మొత్తం 76 పరుగులుచేసింది. షెఫాలీ 19 బంతుల్లోనే అర్ధశతకం పూర్తిచేసింది. మరో ఓపెనర్ మెగ్‌లానింగ్ 21 పరుగులతో ఆమెకు చక్కని సహకారం అందించింది. లక్ష్యఛేదనలో మొదటి ఓవర్ మినహా మిగతా ఓవర్లలో షెఫాలీ వరుస బౌండరనీలతో విరుచుకుపడింది.

తనూజా వేసిన రెండో ఓవర్‌లో 6,4 బాదిన ఆమె కిమ్‌గార్త్‌వేసిన మూడో ఓవర్‌లో హ్యాట్రిక్‌ఫోర్లుకొట్టింది. ఆష్లీ గర్ట్‌నర్‌వేసిన నాలుగో ఓవర్‌లో షెఫాలీ వరుసగా రెండుఫోర్లు ఒక సిక్స్ బాదింది. ఇదే ఓవర్‌లో లానింగ్‌రెండు బౌండరీలు కొట్టింది. తనూజా వేసిన ఆరో ఓవర్‌లో షెఫాలీ నాలుగు, ఐదు బంతులను బౌండరీ అవతలికి పంపించడంతో పవర్‌ప్లేపూర్తయ్యేసరికి ఢిల్లీ 87/0 స్కోరుతో నిలిచింది. మాన్సీ వేసిన ఏ9డో ఓవర్‌లో షెఫాలీ రెండుఫోర్లు, ఓ సిక్స్ బాదింది. జార్జియా వేసిన ఎనిమిదో ఓవర్‌లో మొదటి బంతికి లానింగ్ ఫోర్ బాది ఢిల్లీకి విజయాన్ని అందించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గుజరాత్ జట్టు ఢిల్లీ బౌలర్ల ధాటికి స్వల్పస్కోరుకే పరిమితం అయింది. కిమ్‌గార్త్ 32 టాప్‌స్కోరర్‌గా నిలిచింది. జార్జియా వేర్‌హామ్ 22, హర్లీన్ డియోల్ 20 మాత్రమే చెప్పుకోదగిన స్కోర్లుచేసారు. తొలి ఓవర్‌లోనే మారిజెన్‌షాక్ ఇచ్చింది సబ్బినేని మేఘనను రెండో బంతికే మారిజెన్‌కాప్ క్లీన్ బౌల్డ్‌చేసి ఈ ఓవర్‌లో ఒక్కపరుగు ఇవ్వలేదు. మారిజెన్ తన తనర్వాత ఓవర్‌లో రెండో బంతిక ఇవోల్డార్డ్ ఒకటి, మూడో బంతికి ఆష్లీ గార్డనర్‌ను ఎలాంటి పరుగులి వ్వకుండానే ఔట్‌చేసింది. శిఖా పాండే వేసిన నాలుగో ఓవర్‌లో హేమతత ఐదు పరుగులతో యాస్తికా భాటియాకు చిక్కింది తన మూడో ఓవర్‌లో హర్లీన్ డియోల్‌ను వికెట్లముందు దొరకబుచ్చుకున్న మారిజెన్‌కాప్ నాలుగో ఓవర్ ఇన్నింగ్స్ ఏడో ఓవర్‌లో సుష్మావర్మను రెండు పరుగులకే ఔట్‌చేసి ఐదు వికెట్ల ఘనతను చాటింది. దీనితో 33 పరుగులకే ఆరువికెట్లు కోల్పోయి కష్టాల్లోపడిన గుజరాత్‌ను జార్జియా కిమ్‌గార్త్ ఆదుకున్నారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 33 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. నిలకడగా ఆడుతున్న వేర్‌హామ్‌ను 13 వోర్‌లో రాధాయాదవ్ క్లీన్ బౌల్డ్‌చేసింది. 19వ ఓవర్‌లో తనూజా కన్వార్13, స్నేహ్‌రాణాలను రెండు పరుగులకే శిఖాపాండే ఔట్‌చేసింది. కాగా ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా మారిజాన్నే క్యాప్ ఎంపికయింది.

# పారిపోయిన ఎమ్మెల్యే ఎవరో చెప్పకోండి చూద్దాం!

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి కెటిఆర్ మధ్య ట్వీట్ వార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మధ్య ట్విటర్ వేదికగా శనివారం సాయంత్రం మాటల యుద్ధం కొనసాగింది. మిలియన్ మార్చ్‌ను గుర్తు చేస్తూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన ట్వీట్‌పై కెటిఆర్ ఘాటుగా స్పందించారు. మిలియన్ మార్చ్‌కు పుష్కరకాలం గడిచిందన్న కిషన్‌రెడ్డి.... కెసిఆర్ నియంతృత్వ పాలనలో కనీస గుర్తింపు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి తప్ప మిలియన్ మార్చ్‌కు కారణమైన నేతలకు,ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు,విమోచన దినోత్సవానికి సరైన గుర్తింపు లభించడం లేదని పేర్కొన్నారు. ఉద్యమం పేరిట అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఉద్యమాలనే అణచివేయాలని చూస్తున్నారన్న కిషన్‌రెడ్డి... ఆకాంక్షలను నీరు గార్చేలా తెలంగాణ ప్రజల కళ్లలో కడగళ్లు మిగిల్చేలా కెసిఆర్ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. కొట్లాడి ప్రజలు కొట్లాడితే కల్వకుంట్ల కుటుంబం మాత్రమే కూర్చొని అధికారాన్ని చెలాయిస్తోందని విమర్శలు గుప్పించారు. నాడు ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారిని నేడు పక్కన కూర్చోబెట్టుకుని ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి ఆక్షేపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్న ఆయన... ఉద్యోగ నియామకాలు లేక యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉందని, రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోగా,సంకెళ్లు వేసి బెదిరిస్తున్నారని ట్వీట్ చేశారు. సొంత పార్టీలో మొదలు రాష్ట్ర వ్యాప్తంగా ఆడబిడ్డలకు రక్షణ లేని పరిస్థితి ఉందన్న ఆయన... కెసిఆర్ పాలనలో రాష్ట్రం దౌర్భాగ్య స్థితి ఇది అని ఆక్షేపించారు.

**పారిపోయిన ఎమ్మెల్యే ఎవరో చెప్పుకోండి చూద్దాం: కెటిఆర్**

కిషన్‌రెడ్డి ట్వీట్‌పై తీవ్రంగా స్పందించిన మంత్రి కెటిఆర్... తెలంగాణ ఉద్యమాలో రాజీనామా చేయకుండా పారిపోయిన ఎమ్మెల్యే ఎవరో చెప్పుకోండీ చూద్దామంటూ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని తెలంగాణ పుట్టుకనే పలుమార్లు అవమానించిన మోడీకి, గుజరాతీ బాసుల చెప్పులు మోసే బిజెపి సన్నాసులకు తెలంగాణ ప్రగతి అర్థం కాదని ఆయన ట్వీట్ చేశారు. మోదీ వ్యాక్సిన్ కనిపెట్టిండు అని గొప్పలు చెప్పుకోవడం మాని పనికి వచ్చే పనులు చేయాలని సూచించారు.



శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న తరుణ్‌చుగ్, విజయశాంతి తదితరులు

# బిసిలకు జనసేన అండగా ఉంటుంది

### జెఎస్పీ అధినేత పవన్ కల్యాణ్

### 14న పార్టీ ఆవిర్భావ సదస్సుకు సన్నాహాలు



**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీల రాజ్యాధికారం కోసం ఒకరిని అర్థించాల్సిన అవసరం లేదని జెఎస్పీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు.బీసీలు సంఘటితంగా రాజ్యాధికారాన్ని సాధించుకోవా ల న్నారు. జనసేన రాష్ట్ర కార్యాలయం లో బీసీ సదస్సులో మాట్లాడారు.బీసీ సమస్య లపై అన్ని రాజకీయ పక్షాలు స్పందించాలన్నారు.బీఆర్ఎస్ ఏపీకి వస్తే జనసేన ఆహ్వానించిందన్నారు.ఆ పార్టీ తో భావసారుపత్యం ఏర్పడితే కలిసి పోరాటం చేస్తామన్నారు. తెలం గాణలో 26 కులాలను బీసీల జాబితా నుంచి తొలిగించడంపై భారతీయ రాష్ట్ర సమితి స్పందించాలని కోరుతున్నా మన్నారు. జరిగిన అన్యాయంపై బీసీలకు బీఆర్ఎస్ వివరణ ఇవ్వాల న్నారు.బీసీ కులాలను తొలిగించే విషయంలో అధికార వైకాంగ్రెస్ పార్టీ,ప్రతి పక్షం ,తెలుగుదేశం పార్టీ స్పందించాలన్నారు.మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీసీ సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను రాజకీయ పార్టీలు మోసగిస్తున్నారన్నారు. అధికార పార్టీ బీసీలకు నాలుగేళ్ళలో ఏమీ చేసిందో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని అన్ని బీసీ కులాలు కలిస్తే రాజ్యాధికారం ఇంకెవరికి దక్కదన్నారు.ఇన్నేళ్ళుగా బీసీల సమైక్యత ఎందుకు సాధ్యం కాలేదో అర్థం కావట్లేదన్నారు.గతంలో 93 ఉన్న బీసీ కులాలు ఇప్పుడు 140కి ఎందుకు పెరిగాయని ప్రశ్నించారు.బీసీలకు ఏ పార్టీ అండగా ఉన్నా లేకపోయినా జనసేన పార్టీ స్పందించాలన్నారు.చట్ట సభల్లో సంఖ్యా బలం లేని బీసీలకు ఏం చేయగలం అనే దానిపై ఆలోచిస్తామన్నారు. మీ ఓట్లే మీకు పడవు అని బీసీలను హేళన చేస్తున్నారన్నారు.బీసీ అభ్యర్థిని నిలబెట్టి నప్పుడు అందరు ఏకతాటిపై రావాలన్నారు.నన్ను ఒక కులానికి పరిమిత చేసి బీసీ నాయకులతో తిట్టిస్తున్నారు.నన్ను బీసీలతో తిట్టిస్తే రెండు వర్గా ల వారు గ్రామ స్థాయిలో ఘర్షణకు దిగుతారు. నేను ఒక కులానికి మాత్రమే నాయకుడిని కాదన్నారు. ప్రజలందరికి నాయకుడిగా ఉండాలనుకుంటున్నా అన్నారు.14వ తేదిన మచిలీపట్టణంలో బీసీ ఆవిర్భావ సభ నేపథ్యంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయక కీలక సన్నాహాలు చేస్తున్నారు.

13వ తేదిన కాపు సామాజికవర్గ సంఘాలల్లో ఆయనకు అనుకూలరీతిలో వ్యవహ రించే చేగొండి హరిరామయ్యతో చర్చిస్తారు. ఆ తరువాత ఆయన వారాహి వాహనంలో బందరులో జరిగే ఆవిర్భావ సదస్సుకు వెళ్తారు. బీసీ కులాలు ఎవ్వరిని ప్రాదేయపడకూడదన్నారు. అర్ద రూపాయికి ఆశపడితే దేహీ అనాల్సి వస్తుందన్నారు.

# 22న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం

## 21,22తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేం కటే శ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వతేదీ బుధవారం తెలుగు నూతన "శోభకృ త్ నామసంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సం దర్భం గా 21,22తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 20,21 వతేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.



**బంగారు వాకిలిలో ఆస్థానం:** శ్రీవేంకటేశ్వ రస్వామి కొలువైన ఆనంద నిలయానికి ముందు బంగారువాకిలిలో 22వతేదీ బుధవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ది చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సే నుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సంద ర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊం జల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది.

# వెంకన్న సేవలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి



**తిరుమల,మార్చి 11ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి కెఎస్ శ్రీనివాసరాజు దర్శించు కున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆయన ఇష్ట దైవమ్ వెంకన్నను దర్శించు కున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇప్పటికింతే.. మళ్లీ రండి!

కార్యాలయంలో మొదటిసారి విచారణకు హాజరైన కవిత ఈ నెల 16వ తేదీన మరోదఫా హాజరుకావాలని ఈడీ అధి కారులు ఆదేశించారు. కాగా కవిత విచారణలో ఈడీ అధికారులు ప్రధానంగా ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారం గా ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఇప్పటికే ఈడీ కస్టడీలో వున్న పిళ్లైని ఎదురుగా కూర్చోబెట్టి కవితను ఈడీ అధికారులు రెండు గంటలకు పైగా ప్రశ్నించినట్లు తెలిసింది. కవిత విచారణను ఈడీ అధికారులు వీడియో తీశారని తెలిసింది. కవితనను అక్రమ నగదు రవాణా నిరోధక చట్టం సెక్షన్ 50 కింద పలు అం శాలపై దీంతో పాటు సెల్‌ఫోన్‌ల ధ్వంసంపైనా విచారించారని తెలిసింది. ఈడీ జాయింట్ డైరక్టర్ నేతృత్వంలో మహిళా అధికారి సమక్షంలో ఈ విచారణ సాగింది.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత ఈడీ రెండవ విచారణ ముగిసింది. గత డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో ఏడు గంటల పాటు సా గిన ఈడీ విచారణ శనివారం నాడు రెండవ దఫా విచారణ ఢిల్లీలోని ఈడీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. తన విచారణను రెండసారి కూడా ఇంట్లో నిర్వహించాల ని, అలా కుదరకుంటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేబట్టాలని కవిత కోరగా అందుకు ఈడీ అధికారులు తిరస్కరించడం తెలిసిందే. మొదట ఈ విచారణ ఈ నెల తొ మ్మిదవ తేదీనే జరగాల్సి వుండగా కవిత విజ్ఞప్తి మేరకు 11వ తేదీకి మారింది. కాగా ఈడీ విచారణ కోసం శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఢిల్లీలోని కెసి ఆర్ ఇంటి నుంచి బయలుదేరి నేరుగా ఈడీ కార్యాలయానికి ఆమె చేరుకున్నారు. కవిత వెంట ఆమె భర్త అనిల్‌తో పాటు న్యాయవాదులు రాగా వారిని అధికారులు బ యటే నిలిపి వేసి, కవితను ఒక్కరినే కార్యాలయంలో అనుమతించారు. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ సాయంత్రం నాలుగు గంటలకు భోజన విరామం ఇచ్చారు. తిరిగి సాయంత్రం ఐదు గంటలకు మొదలై రాత్రి రాత్రి ఎనిమిది గంటల పాటు సాగింది. మధ్యన ఒకసారి కొద్దిసేపు టీ బ్రేక్ ఇచ్చారు. కాగా కవిత విచారణ ప్రధానంగా ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారంగా సాగిందని తెలిసింది. ఈ స్కాంలో మొదటి నుంచి ఏం జరి గిందనే విషయాలను వీరిద్దరు ఈడీతో పాటు సిబిఐ అధికారులు వెలుగులోకి తెచ్చిన వివరాల ఆధారంగా ఈడీ కవితను ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. ఇదే సమయం లో లిక్కర్ స్కాంకు సంబంధించి హైదరాబాద్‌లో జరిగిన సమావేశాల గురించి కవితను ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో పాటు ఇదే కేసుకు సంబంధించి ఇప్పటికే ఈ డీ కస్టడీలో వున్న రామచంద్ర పిళ్లైని కవిత ఎదురుగా కూర్చోబెట్టి రెండు గంటలకు పైగా ప్రశ్నించారని తెలిసింది. వీరిద్దరి విచారణ సమయంలో తాను కవితకు బినా మిగా వున్నట్లు పిళ్లై చెప్పిన విషయాన్ని ఈడీ అధికారులు ప్రస్తావించారని తెలిసింది. కవిత చెప్పినట్లుగానే తాను లిక్కర్ స్కాంలో వ్యవహరించినట్లు పిళ్లై తన వాంగ్మూ లంలో వెల్లడించగా ఇదే విషయాన్ని ఈడీ అధికారులు కవిత వద్ద ప్రస్తావించి ఆమె అభిప్రాయాన్ని తెలుసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో పిళ్లై తన వాంగ్మూ లాన్ని వెనక్కు తీసుకుంటున్నట్లు సిబిఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ గురించి కూడా ఈడీ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు ఢిల్లీ మద్యం కుంభ కోణంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు మనీష్ సిసోడియాతో ఎన్నిసార్లు భేటీ అయ్యారనే విషయమై కూడా కవితను ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు స మాచారం. ఈ స్కాంలో సౌత్ గ్రూప్‌లో వున్న వారిలో ఎవరి వాటా ఎంత...? అందులో మీ వాటా ఎంత...? అనే విషయాలను కూడా ఈడీ అధికారులు పలుమా ర్లు కవితను అడిగారని సమాచారం. లిక్కర్ స్కాం చట్ట విరుద్ధమనే విషయం మీకు తెలుసా...? ఇలా చేయడం వల్ల మీరు ఇబ్బందులకు గురయ్యే అవకాశం వుందనే విషయం తెలుసా...? అని కూడా ఈడీ అధికారులు కవితతో అన్నట్లు సమాచారం. ఢిల్లీలో మద్యం పాలసీలో మార్పులు తెచ్చింది మీరేనా...? ఈ మార్పుల వెనుక ఎవరెవరి పాత్ర వుంది...? మనీష్ సిసోడియాతో మీకు ఎలా పరిచయం అయ్యింది...? ఢిల్లీ సర్కారుకు సౌత్ గ్రూప్‌కు మధ్యవర్తి మీరేనా...? ఢిల్లీ మద్యం వ్యాపారంతో మీకున్న సంబంధం ఏమిటీ...? ఈ స్కాం లో మీ పాత్ర ఎంతవరకు వుంది...? అరుణ్ రామచంద్ర పిళ్లై మీ బినామీయా కాదా...? ఈ విష యమై పిళ్లై చెప్పినదాంట్లో నిజం వుందా...? లేదా...? పిళ్లైకి మీకు మధ్య జరిగిన ఆర్థిక లావా దేవీలు ఏమైనా వున్నాయా...? వుంటే వీటి వివరాలు ఏమిటీ...? రామచంద్ర పిళ్లైతో వ్యాపారం చేస్తే నాతో చేసినట్లు అని మీరు చెప్పిన మాట నిజమా కాదా...? సౌత్ గ్రూపుకు మీకు వున్న సంబంధం ఏమిటీ...? చార్టెట్ ఫ్లైట్‌లో ఢిల్లీకి వెళ్లి ఆప్ నేతలకు 130 కోట్ల రూపాయల లంచం ఇచ్చారన్నది నిజమేనా...? ఈ 130 కోట్ల రూపాయలు ఎక్కడివి...? ఎవరిచ్చారు...? అని ఈడీ అధికారులు కవితను ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొని అరెస్టయిన వారిని ఇదివరకు ఎప్పుడైనా కలిశారా...? సమీర్ మహేంద్రుతో ఎన్నిసా ర్లు భేటీ అయ్యారు...? అరబిందో డైరక్టర్ శరత్ చంద్రారెడ్డిని ఎన్నిసార్లు కలిశారు...? ఈ కేసులో ఆధారాలు ధ్వంసం చేసేందుకు సెల్‌ఫోన్లు ధ్వంసం చేసిన మాట నిజమేనా...? సెల్‌ఫో న్లు ఎందుకు ధ్వంసం చేశారు...? ఎన్ని సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారు...? గోరంట్ల బుచ్చిబాబు, అభిషేక్ బోయిన్‌పల్లికి మీకు వున్న సంబంధం ఏమిటీ...? అని కూడా ఈడీ అధికారులు కవిత ను ప్రశ్నించారని తెలిసింది. బుచ్చిబాబుతో జరిగిన వాట్సాప్ చాటింగ్ ధ్వంసం గురించి కూడా ఈడీ ప్రశ్నించిందని తెలిసింది. ఓవైపు కవిత ను, పిళ్లైని ఏకకాలంలో విచారించిన ఈడీ అధికారులు ఇదే సమయంల మనీష్ సిసోడియా, దినేష్ అరోరా. బుచ్చిబాబు, సిసోడియా మాజీ కార్యదర్శి అరవింద్, ఢిల్లీ అబ్కారీ శాఖ మాజీ అధికారులు కుల్దీప్ సింగ్, నరేంద్ర సింగ్‌లను విడివిడిగా, కలిపి ఈడీ అధికారులు విచారించినట్లు తెలిసింది.

**విచారణ సుదీర్ఘంగా సాగడంతో అరెస్టుపై వార్తలు..**
**ఎనిమిది గంటలకు బయటకు రావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో సంతోషం**

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో కవితను ఈడీ అధికారులు తొమ్మిది గంటలపాటు సుధీర్ఘంగా విచారించడంతో ఒక దశలో ఆమెను అరెస్టు చేస్తారేమోనని వార్తలు వెలువడ్డాయి. సాధారణంగా మహిళలను సాయంత్రం ఆరు గంటల తరువాత విచారణ చేసే సాంప్రదాయం లేనందున, ఈ సమయం దాటితే అరెస్టు తప్పదనే వాదన లను న్యాయ నిపుణులు చెప్పడంతో కవిత అరెస్టు తప్పదేమోనని బిఆర్ఎస్ శ్రేణులు భావించాయి. విచారణ సాయంత్రం ఐదున్నర లేదా ఆరు గంటల వరకు జరుగు తుందని, ఆ తరువాత కవిత బయటకు వస్తారని వార్తలు వచ్చాయి. అయితే విచారణ రాత్రి ఎనిమిది గంటల వరకు సాగింది. కవిత విచారణ సమయంలో ఆమె సెలఫోన్‌ను ఈడీ అధికారులు తీసుకోవడంతో అరెస్టు ఖాయమని భావించారు. అయితే ఎనిమిది గంటల 10 నిమిషాలకు కవిత ఈడీ కార్యాలయం నుంచి బయటకు రావడంతో బిఆర్ఎస్ శ్రేణులు సంతోషంతో ఊపిరి పీల్చుకున్నాయి. వి చారణ తరువాత ఈడీ కార్యాలయం బయటకు వచ్చిన కవిత మీడియాతో మాట్లాడకుండానే నే రుగా ఢిల్లీలోని కెసిఆర్ ఇంటికి వెళ్లారు.

